WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 98 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | మంగళవారం 18 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

# మంత్రివర్గ రేసులో ఆ ముగ్గురు!

- బీజేపీ కొత్త జాతీయ కమిటీలో కె.లక్ష్మణ్, డీకే అరుణకు దక్కని చోటు
- కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణ నుంచి ఒకరిద్దరికి పదవులు లభిస్తాయని ప్రచారం
- రేసులో ఈటల, ధర్మపురి అర్వింద్, గోడెం నగేశ్ పేర్లు ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ



**న్యూఢిల్లీ**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సోమువారం ప్రకటించిన కొత్త జాతీయ కార్యవర్గం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జాతీయ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో జరిపిన ఈ మార్పుచేర్పుల్లో జాతీయ ఓబీసీ మోర్చా - మిగతా7లో



## పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం

- 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్ట్ చేశాం
- అమిత్ షా కీలక ప్రకటన
- దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- ఐఎస్ఐ మద్దతు గల షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు ప్రకటన
- తద్వారా విధ్వంసర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు వెల్లడి

# విద్య, వైద్యానికి ప్రాధాన్యం

- పదేళ్లలో పేదల ఆస్పత్రులు కట్టలేదేం?
- కూలిపోయే స్థితిలో ఉన్న ఉస్మానియాను నిర్వీర్యం చేశారు
- సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లలో ఆస్పత్రుల నిర్మాణం మర్చిపోయారు
- వరంగల్‌లో పెద్ద మాటలు చెప్పి ఉన్న ఆస్పత్రిని కూల్చేశారు
- సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం



**హైదరాబాద్**

'కూలిపోయే పరిస్థితిలో ఉన్న వందేళ్ల నాటి ఉస్మానియా ఆస్పత్రిని తిరిగి నిర్మించాలని పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఆలోచన చేయలేదు. సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లలో కొత్త ఆస్పత్రులకు టెంకాయ కొట్టి వాటి నిర్మాణం మర్చిపోయారు. వరంగల్‌లో పెద్ద మాటలు చెప్పి ఉన్న ఆసుపత్రిని కూల్చేశారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే వాళ్ల పార్టీ నాయకుడిని తీసుకొచ్చి ఇక్కడ (టిమ్స్ ఆస్పత్రి) కలియ దిరిగారు. దీన్ని మేం కట్టాం.. రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నాడన్నారు. నువ్వు నిజంగా కడితే రిబ్బన్ కట్ చేయడానికి పదేళ్లలో సమయం దొరకలేదా? కేసీఆర్ నాకు సాయం చేసినా - మిగతా7లో



## బీజేపీ నూతన జాతీయ కార్యవర్గం

- పురందేశ్వరికి ఉపాధ్యక్ష పదవి
- ప్రధాన కార్యదర్శులుగా 8 మంది
- బీజేపీ జాతీయ నూతన కార్యవర్గం ప్రకటించిన నితిన్ నబీన్
- 13 మందికి బీజేపీ ఉపాధ్యక్ష పదవులు
- 8 మందికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవులు



## త్వరలోనే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలో భారత్ స్వయం సమృద్ధి

- అశ్విని వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు
- కీలక ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్లలో స్వయం సమృద్ధి సాధిస్తున్న భారత్
- ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్ చైనాకు ఎగుమతి చేస్తున్న భారత పరిశ్రమలు
- ఎన్‌క్లోజర్లు, ఆప్టికల్ ట్రాన్స్‌సీవర్స్, ఆనోడ్ మెటీరియల్స్‌లోనూ ఆత్మనిర్భరత

# 'సర్' ముసాయిదా జాబితా విడుదల



- సర్ డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి
- 92 లక్షల మందికి నోటీసులు ఇస్తామని వెల్లడి
- నోటీసులు అందుకున్నవారు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్ 16 తుదిగడువు
- 60 లక్షల అనామలీస్‌తో పాటు 32 లక్షల నోమ్యాపింగ్ ఓట్లకు నోటీసు

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ముసాయిదా జాబితా విడుదలైంది. బీఎల్‌వోలు డిజిటలైజ్ చేసిన సమాచారం ఆధారంగా ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. 2కోట్ల 64 లక్షల 87వేల ఓట్లను ముసాయిదాలో పొందుపర్చారు. ఇది 78.30శాతంగా ఉంది. ఇందులో 92లక్షల మందికి నోటీసులిస్తామని సీఈవో(ఎన్నికల ప్రధానాధికారి) సుదర్శన్ రెడ్డి తెలిపారు. 60 లక్షల అనామలీస్ తో పాటు 32 లక్షల నోమ్యాపింగ్ ఓట్లకు నోటీసులివ్వనున్నారు. నోటీసు ప్రక్రియ నెల రోజు పాటు కొనసాగుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఆ తర్వాత మరో నెల పాటు అభ్యంతరాలు, వివరణలు తీసుకుంటారు. ప్రక్రియ అంతా ముగిశాక తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో భాగంగా మరో ప్రక్రియ మొదలైంది. జూన్ 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పర్యవేక్షణలో బీఎల్ఓలు 3.38 కోట్ల ఎన్యుమరేషన్ పత్రాలను అందించారు. అందులో తిరిగి 2.64 కోట్లకు పైగా ఫారాలు తిరిగి రావడంతో బీఎల్ఓలు వాటిని డిజిటలైజ్ చేశారు. 73లక్షలకు పైగా ఓట్లు తగ్గిపోయాయి. ఇందులో అబ్సెంట్, షిఫ్టింగ్, డెత్, డూప్లికేట్) వంటి కారణాలతో పత్రాలు రాలేదు. వీటి మొత్తం 21.70శాతంగా ఉంది. ఇందులో చనిపోయిన వాళ్లు 9లక్షల 22వేల 229 పర్మినెంట్లీ - మిగతా7లో



## నిషేధిత భూములపై టోల్‌ఫ్రీ

- 22(ఏ) భూముల అప్‌డేట్‌లో పొరపాటు
- అధికారుల తరపున క్షమాపణలు కోరిన మంత్రి పొంగులేటి
- ప్రైవేటు ఆస్తులను 22(ఏ) నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని హామీ
- 22(ఏ) జాబితా ఫిర్యాదుల పరిష్కారం కోసం 18005994788 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు



## అణు ప్రమాదంలో న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం కోర్టులను నిరోధిస్తుందా?

- ఈ చట్టం కింద ఏర్పాటు చేసే నియంత్రణ మండలిలో సభ్యులను నియమించే ప్రక్రియలో ఎలాంటి ప్రయోజనాల సంఘర్షణ లేదనే విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆదేశం



## 2014 నుంచి నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు

- ఝార్ఖండ్ సర్కార్ సంచలన నిర్ణయం
- 2014 నుంచి జరిగిన అన్ని పరీక్షలపై సమగ్ర విచారణకు ఆదేశం
- అన్ని పరీక్షలు, ప్రకటించిన ఫలితాలు, ఎంపిక చేసిన అభ్యర్థుల లిస్టు సహా ఆ సంస్థకు సంబంధించిన ప్రతిదానినీ రద్దు
- కేంద్ర ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టానికి చేసిన సవరణలపై చర్చించడానికి త్వరలో సమావేశమవుతాం.

# ప్రతిభావంతులకు దారెల్లి చిరంజీవి ఆర్థిక ప్రోత్సాహం భారీగా నగదు బహుమతుల ప్రదానం...

**విద్యాభివృద్ధికి గ్రామీణ ప్రముఖుల మద్దతు**
**అభినందనీయమన్న గ్రామస్థులు....**
**పోలంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో**
**ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...**

వత్సవాయి ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:





వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 15న అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో, వైభవంగా జరిగాయి.పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ వేడుకల్లో భాగంగా గత పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దారెల్లి చిరంజీవి విద్యార్థులలో పోటీతత్వాన్ని, ఉన్నత చదువుల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు తన వంతుగా భారీగా నగదు బహుమతులను అందజేసి ప్రోత్సహించారు.?దారెల్లి చిరంజీవి అందించిన ఆర్థిక సాయం మొదటి స్థానం (పొదిల శ్రావణి): 5,000/- నగదు బహుమతి రెండవ స్థానం (చింతల యామిని): 3,000/- నగదు బహుమతి మూడవ స్థానం (వై.ఉమామహేశ్వరి): 2,000/- నగదు బహుమతి దారెల్లి చిరంజీవితో పాటు గ్రామానికి చెందిన మరికొందరు దాతలు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థినులకు ప్రత్యేకంగా నగదు సాయం ప్రకటించారు. బ్రహ్మం (పెంట్యాలవారిగూడెం నివాసి): విద్యార్థినుల ప్రోత్సాహార్థం ప్రత్యేకంగా మొదటి బహుమతిగా 5,000/-, రెండో బహుమతిగా 3,000/-, మూడో బహుమతిగా ?2,000/- చొప్పున ముగ్గురికీ నగదు అందజేశారు.హుస్సేన్ (పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు): తన సొంత నిధుల నుంచి మొదటి స్థానానికి 5,000/-, రెండో స్థానానికి 2,000/- బహుకరించారు.ఆవల రామారావు (మాజీ ఎంపీటీసీ): మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థినికి 2,000/- నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.ఈ కార్యక్రమం పోలంపల్లి సొసైటీ అధ్యక్షులు మన్నె బాలకృష్ణ, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దల సమక్షంలో ఎంతో వైభవంగా జరిగింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహిస్తూ అండగా నిలిచిన దారెల్లి చిరంజీవికి, ఇతర దాతలందరికీ పాఠశాల యాజమాన్యం మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ దొంగ ఏడుపులు సిగ్గుచేటు: బోనకల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం!...

**జాలిమూడి కాలువ పరిహారంపై లింగాల**
**కమల్ రాజ్ డ్రామాలు అపాపియాలి!...**
**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో బాధిత**
**రైతులందరికీ న్యాయం చేస్తాం!...**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:

తన పదేళ్ల పాలనలో రైతుల ఉసురుపోసుకుని, అధికార మదంతో నోళ్లు నొక్కిన బిఆర్ఎస్ పార్టీ, నేడు అధికారం పోగానే దొంగ ఏడుపులు ఏడుస్తుండటం సిగ్గుచేటని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. బోనకల్ మండలం ఆళ్ళపాడు-రాయన్నపేట గ్రామాల మధ్య ఉన్న జాలిమూడి కాలువ పూడికతీత పనులను అడ్డుకుంటూ బిఆర్ఎస్ నాయకుడు లింగాల కమల్ రాజ్ రైతులను ముందుబెట్టి ఆడుతున్న నాటకాలపై శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విరుచుకుపడ్డారు. ?2013లో మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే రైతుల ప్రయోజనాల కోసం జాలిమూడి కాలువ తవ్వకానికి శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.అయితే ఆ సమయానికి పరిహారం పంపిణీ పూర్తికాకపోవడంతో పనులు నిలిచాయని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ నేతలు తమ కడుపు నింపుకోవడానికి దౌర్జన్యాలకు తెగబడ్డారని ఆరోపించారు.తమ పెద్దల అధికార బలంతో రైతులకు కాపలా పెట్టి నిర్బంధించి, పైసా పరిహారం ఇవ్వకుండా, బెదిరించి దౌర్జన్యంగా భూములను లాక్కున్న నీచ చరిత్ర బిఆర్ఎస్ దేనని మండిపడ్డారు.కనీసం మనుషులుగా కూడా చూడని ద్రోహులు "అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు కమల్ రాజ్ ఏం చేశారు?" అని రామకోటేశ్వరరావు నిలదీశారు.తమ భూములకు పరిహారం ఇవ్వాలని బాధిత రైతులు కమల్ రాజ్ ఇంటి చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా, వారిని కనీసం మనుషులుగా కూడా చూడకుండా గెంటేసిన ద్రోహులు నేడు రైతు రక్షకుల్లా నటిస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.నాడు రైతులకు తీవ్ర అన్యాయం చేసి, వారికి దక్కాల్సిన హక్కులను కాలరాసిన బిఆర్ఎస్ నేతలకు, నేడు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేనేలేదని స్పష్టం చేశారు.

**ఇది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం!...**




నేడు రాష్ట్రంలో ఉన్నది ప్రజల, రైతుల కాంగ్రెస్ ప్రభుత్వమని.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రతి పేదవాడికి, రైతుకు పార్టీలతో సంబంధం లేకుండా న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నేతలు చేసిన పాపాలను కడిగేసి, జాలిమూడి కాలువ బాధిత రైతులకు పరిహారం అందేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన న్యాయం జరిపిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా తమ రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను వాడుకోవడం మానకపోతే ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబుతో పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు దేవుడెరుగు.. ఉన్న పథకాలకూ దిక్కులేకుండా చేశారు: మాజీ జెడ్పిటిసి బానోతు కొండ ఫైర్....

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టేం**
**ఎత్తివేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి....**
**బోనకల్ తహసీల్దార్‌కు వినతిపత్రం**
**అందజేసిన బీఆర్ఎస్ నాయకులు....**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:






పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్న 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలపై తెలంగాణ హైకోర్టు విధించిన స్టేను వెంటనే ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని బోనకల్ మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బోనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.


**పేదల జీవితాలతో చెలగాటం వద్దు - మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ...**

కేసీఆర్ పాలనలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో నిరంతరాయంగా అమలై పేద కుటుంబాలకు కొండంత అండగా నిలిచాయని కొనియాడారు. అయితే, ప్రస్తుతం కోర్టు స్టే కారణంగా ఇప్పటికే వివాహాలు చేసుకున్న అర్హులైన పేద కుటుంబాలు ఆర్థిక సాయం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు."కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రాజకీయాలకు అతీతంగా పేద కుటుంబాల సంక్షేమానికి సంబంధించినవి. పేదింటి ఆడబిడ్డల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదు.' కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆడబిడ్డ వివాహానికి రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీ అమలును పక్కన పెడితే.. గత ప్రభుత్వం అందించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధి కూడా సకాలంలో అందడం లేదని నాయకులు తీవ్రంగా విమర్శించారు.? హైకోర్టు స్టే నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే న్యాయ నిపుణులతో సంప్రదించి రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలి.ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. న్యాయపరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పేద కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలి.?ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మాజీ మండల కన్వీనర్ వేమూరి ప్రసాదు, మాజీ మండల కార్యదర్శి పారా ప్రసాదు, నాయకులు కాకాని శ్రీనివాసరావు, ఇటికల శ్రీనివాసరావు, గద్దల వెంకటేశ్వర్లు, వెంగళ కనకయ్య, రాజారావు, కేతినేని సత్యనారాయణ, ఎంపీటీసీ ముఖపాటి అప్పారావు, వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ కంచర్ల బాబు, ఎనమద్ది శ్రీనివాసరావు, ఎస్ కే మేరా, మరీదు శేషు, తెల్లూరి రమేష్, మల్లెల వేలాద్రిలతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మిబిషాదీ ముబారక్ పథకాల పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమం చేపట్ట బడును.**

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 16
సంగారెడ్డి జిల్లా ప్రతినిధి. డీ. ప్రేమ్.




కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయం బాధ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి శాసనసభ్యులు , బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అంశంలో హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయకుండా పథకాన్ని రద్దు చేసినందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నందున ప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని బి ఆర్ ఎస్ ప్పార్టీ ఆదేశాలు ఇచ్చింది. అందుకోసం సోమవారం సంగారెడ్డి పట్టణంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. స్థలం ముందుగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి నాయకులు కార్యకర్తలు రావలసిందిగా సంగారెడ్డి శాసనసభ్యులు పిలుపునిచ్చారు. సమయం ఉదయం 10 గంటలకు తేదీ 17 బి8 2026. అందరూ తప్పక రావాలని ఈ నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం కోరినారు.

# బోనకల్ లో నూతన పోలింగ్ బూత్ ల ఏర్పాటుకై "ప్రజావాణి"లో వినతి పత్రం అందజేత!




**స్పందించిన కాంగ్రెస్ పార్టీ బోనకల్ గ్రామ శాఖ...**

బోనకల్, ఖమ్మం జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:

ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రతినిధులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి నూతన పోలింగ్ బూతుల ఏర్పాటుపై వినతి పత్రం అందజేశారు.?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, బోనకల్ గ్రామంలో రోజురోజుకూ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని తెలిపారు.ప్రస్తుతం గ్రామంలో సుమారు 3,700 మంది ఓటర్లు ఉన్నారని,అయితే మండల కేంద్రంలో కేవలం 3 పోలింగ్ బూతులు (113, 114, 115) మాత్రమే అందుబాటులో ఉన్నాయని వివరించారు. దీనివలన ఎన్నికల సమయంలో ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, సుదీర్ఘ సమయం క్యూ లైన్లలో వేచి చూడాల్సి వస్తోందని గుర్తుచేశారు.?తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల ప్రకటించిన నూతన నిబంధనలు మరియు మార్గదర్శకాల ప్రకారం.. ప్రతి ప్రతిపాదిత ఓటర్ల సంఖ్య ఆధారంగా బోనకల్ గ్రామానికి అదనంగా మరో 2 నూతన పోలింగ్ బూత్ లు తక్షణమే అవసరం అని నాయకులు స్పష్టం చేశారు.చాలా కాలంగా నిరీక్షిస్తున్న ఈ సమస్యను తదుపరి ఎన్నికలు జరిగే నాటికి పరిష్కరించేలా, జిల్లా ఎన్నికల సంఘం అధికారి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలని ఎంపీడీవోను కోరారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పరిశీలించి, బోనకల్ గ్రామ ప్రజలకు నూతన బూత్ లు కేటాయించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటపల్లి స్వామి, ఉపాధ్యక్షులు జ్వాల నాయక్, కార్యదర్శి గుగులోతు వేణుగోపాల్, కోశాధికారి గాలి రాము, సహాయ కార్యదర్శి మల్లెల ఉపేందర్ తో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరేడ బాలరాజు అకాల మరణం పట్ల మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ తీవ్ర దిగ్భ్రాంతి...




**బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ!...**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:

బోనకల్ స్థానిక నేరేడ బాలరాజు అకాల మరణం పట్ల మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బాలరాజు భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.?ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ... "బాలరాజు మృతి ఆయన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ ఆవేదన నుంచి తేరుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ఆయన కుటుంబానికి ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ నివాళి కార్యక్రమంలో వేమూరి ప్రసాద్, బాజీ, మున్న, సిద్దు, భూషి, పత్తిపాటి సురేష్, నవీన్, సంపత్, షేక్ జాన్ పాషా లతో పాటు పలువురు రైల్వే సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొని బాలరాజుకు నివాళులర్పించారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# జగ్గయ్యపేటలో ఉప్పెనలా ఎగిసిపడిన 'ఇనాం' ఆగ్రహం!..





**రూ. కోట్ల విలువైన ఇనాం భూములపై నిషేధం ఎత్తివేయాలని భారీ ప్రదర్శన...**
**తహసిల్దార్ కార్యాలయం ముట్టడి..160 వినతిపత్రాలు అందజేత...ఈనెల 20 నుండి రిలే నిరాహార దీక్షలు!..**

జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:

జగ్గయ్యపేట పట్టణంలో సర్వీస్ ఇనాం భూబాధితులు తమ భూములపై విధించిన నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారీ నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. జగ్గయ్యపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆవరణ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన ప్రధాన వీధుల గుండా ఎన్టీఆర్ సర్కిల్, రాజీవ్ చౌక్, పి.ఎస్.ఆర్ చౌక్, అంబేద్కర్ చౌక్‌ల మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. పదివేల మంది బాధితుల ఆక్రోశంతో పట్టణ వీధులు హోరెత్తాయి. బాధితులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.?జీవో రద్దు: 2013లో ఇనాం భూముల క్రయవిక్రయాలపై నిషేధం విధిస్తూ జారీ చేసిన జీవోను తక్షణమే రద్దు చేయాలి.1956 ఇనాం అబాలిషన్ యాక్ట్‌ను పునరుద్ధరించి, గతంలో చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగిన భూములపై నిషేధం ఎత్తివేయాలి. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఇనాం భూములపై నిషేధాన్ని తొలగిస్తూ ప్రభుత్వం తీర్మానం చేయాలి.బాధితుల సంఘం తహసిల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో ఇనాం బాధితుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రభుత్వం చేసిన చారిత్రాత్మక తప్పిదం వల్ల రాష్ట్రంలో దాదాపు లక్ష ఎకరాల ఇనాం భూములకు సంబంధించి కోటి మంది బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్లు కాక, అవసరానికి భూములు అమ్ముకోలేక ఇప్పటికే అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. ”2019లోనే ఇనాం భూములను తిరిగి యజమానులకు అప్పగించేందుకు రాష్ట్రపతి ఆర్డినెన్స్ ఆమోదం పొందే సమయంలో అసెంబ్లీ రద్దు కావడంతో ప్రక్రియ నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఈ సమస్యను పట్టించుకోకపోవడం దారుణం. ఒక్క జగ్గయ్యపేట నియోజకవర్గంలోనే 2,000 ఎకరాల్లో 10,000 మంది బాధితులు పదేళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు.”

**ఇనాం బాధితుల సంఘం నేతలు**

ఈనెల 20 నుండి రిలే దీక్షలు -- ప్రాణత్యాగానికైనా సిద్ధం!ప్రభుత్వం స్పందించి నిషేధం ఎత్తివేసే వరకు తమ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.అందులో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. భూములపై నిషేధం తొలగించకపోతే ప్రాణత్యాగానికైనా వెనుకాడమని హెచ్చరించారు.

**తహసిల్దార్ శిరీషకు 160 అర్జీల అందజేత**

ఆందోళన అనంతరం,నిరసనలో పాల్గొన్న ఇనాం భూబాధితులంతా మూకుమ్మడిగా తహసిల్దార్ శిరీషను కలసి వేర్వేరుగా 160 వినతిపత్రాలను (అర్జీలను) సమర్పించారు. ఈ అర్జీలను 'పి.ఆర్.జి.ఎస్'లో నమోదు చేసి, సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇనాం బాధితుల సంఘం అధ్యక్షులు రాచకొండ కోటేశ్వరరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్లు రంగాపురం నరసింహారావు, సిహెచ్. ప్రసాద్, గద్దె సుధీర్, టిడిపి నేత గట్టిడి దుర్గా ప్రసాద్, బిజెపి నేత వి.రామకృష్ణ, జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కాకరపర్తి వెంకట రమేష్ మరియు భారీ సంఖ్యలో ఇనాం భూబాధితులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో తొలి సీ అండ్ డీ వ్యర్థాల సేకరణ కేంద్రం బిగౌలిదొడ్డిలో ప్రారంభం..

**రోజుకు 100 టన్నుల నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సామర్థ్యం**
**బిరోడ్లు, చెరువులు, ఖాళీ స్థలాల్లో అక్రమ డంపింగ్‌కు చెక్: జయేశ్ రంజన్**

హైదరాబాద్, ఆగస్టు 17 , (తెలుగు జ్యోతి ప్రతినిధి)

సైబరాబాద్‌లో భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల (కన్‌స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్--సీ అండ్ డీ) నిర్వహణను మరింత పటిష్టం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), హైదరాబాద్ సీ అండ్ డీ వేస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో గౌలిదొడ్డిలో ఏర్పాటు చేసిన సైబరాబాద్ తొలి ప్రత్యేక సీ అండ్ డీ వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కేంద్రం రోజుకు 100 టన్నుల వరకు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉంది. మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి జయేశ్ రంజన్, ఐఏఎస్ కేంద్రాన్ని ప్రారంభించారు. సీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఐఏఎస్ సమక్షంలో కార్యక్రమం జరిగింది.అక్రమ డంపింగ్‌కు అడ్డుకట్టఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. నగరంలోని రోడ్లు, జలాశయాలు, ఖాళీ స్థలాలను పరిరక్షించేందుకు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గౌలిదొడ్డిలో ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల బదిలీ కేంద్రం ద్వారా నిర్మాణ వ్యర్థాలను క్రమబద్ధంగా సేకరించి, అధికారిక ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించే వ్యవస్థఅందుబాటులోకి వచ్చిందని తెలిపారు.సుస్థిర పట్టణాభివృద్ధికి ఈ విధానం దోహదపడటంతో పాటు సైబరాబాద్ ప్రాంతంలోపరిశుభ్రతనుమెరుగు పరుస్తుందనిచెప్పారు.బిల్డర్లు, ప్రజలకు సులభతర సేవలుసీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన మాట్లాడుతూ గౌలిదొడ్డి కేంద్రం ద్వారా బిల్డర్లు, కాంట్రాక్టర్లు, నగరవాసులు తమ నిర్మాణ వ్యర్థాలను బాధ్యతాయుతంగా తరలించేందుకు సులభమైన మార్గం ఏర్పడిందన్నారు. తక్కువ పరిమాణంలో వ్యర్థాలు ఉత్పత్తి చేసే పౌరుల కోసం సీఎంసీ రీజనబుల్ ఛార్జీలతో ఆన్-డిమాండ్ కలెక్షన్ సేవలను కూడా అందిస్తుందని తెలిపారు.నిర్మాణ వ్యర్థాలను రోడ్ల పక్కన, చెరువుల సమీపంలో, ఖాళీ స్థలాల్లో ఎక్కడపడితే అక్కడ వేయవద్దని ఆమె ప్రజలను కోరారు. అక్రమంగా వ్యర్థాలను పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.


**సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శక నిర్వహణ**

గౌలిదొడ్డి కేంద్రంలో నిర్మాణ వ్యర్థాల పరిమాణాన్ని కచ్చితంగా కొలిచి నమోదు చేసేందుకు ఇంటిగ్రేటెడ్ వేబ్రిడ్జ్, డేటా రికార్డింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కేంద్రానికి వచ్చే వ్యర్థాల అసలు బరువు ఆధారంగానే



రుసుము నిర్ణయించడంతో బిల్లింగ్‌లో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా కేంద్రం నిరంతరం సీసీటీవీ నిఘాలో పనిచేస్తుంది. సేకరించిన వ్యర్థాలనుఅధికారికప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించి, వాటిలో తిరిగి ఉపయోగపడే వనరులను పునరుద్ధరించనున్నారు.ఎనిమిది ప్రధాన ప్రాంతాలకు సేవలుగౌలిదొడ్డి సీ అండ్ డీ వ్యర్థాల కేంద్రం కొండాపూర్, మసీద్‌బండ, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, నార్సింగి, నల్లగండ్ల,శేరిలింగంపల్లిప్రాంతాలకు సేవలు అందించనుంది. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, సాధారణ పౌరులు తమ నిర్మాణ వ్యర్థాలను నిర్దేశిత కేంద్రానికి తరలించే అవకాశం కల్పించారు.నాలుగు కేంద్రాల్లో ఇదే మొదటిదిసైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నాలుగు సీ అండ్ డీ వ్యర్థాల బదిలీ కేంద్రాల్లో గౌలిదొడ్డి కేంద్రం మొదటిది. వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యే ప్రాంతాలకు సమీపంలోనే సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా అక్రమ డంపింగ్‌ను అరికట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.వికేంద్రీకృత విధానం ద్వారా వ్యర్థాల సేకరణ, రవాణా సమయం, వ్యయం తగ్గడంతో పాటు అధికారిక ప్రాసెసింగ్ కేంద్రాలకు వ్యర్థాలను వేగంగా తరలించే అవకాశం ఏర్పడుతుంది.సర్క్యులర్ ఎకానమీకి ఊతంరీ (రీ) సంస్థ సర్క్యులర్ ఎకానమీ బిజినెస్ హెడ్ కృష్ణ తోట మాట్లాడుతూ.. నిర్మాణ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రాంతాలకు సమీపంలోనే క్రమబద్ధమైన సేకరణమౌలి కవసతులుఅందుబాటులోకి రావడం సమర్థవంతమైన సీ అండ్డీవ్యర్థాలనిర్వహణకు తొలి అడుగు అన్నారు.కచ్చితమైన తూకం, డిజిటల్ రికార్డులు, పారదర్శక పర్యవేక్షణతో గౌలిదొడ్డి కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. వ్యర్థాల అక్రమ డంపింగ్‌ను అడ్డుకోవడం, వాటి నుంచి తిరిగి ఉపయోగపడే వనరులనువె లికితీయడం,నిర్మాణరంగంలోపునర్వినియోగాన్ని పెంచడమే లక్ష్యమన్నారు.మరో మూడు కేంద్రాలకు ప్రణాళికసైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరో మూడు సీ అండ్ డీ వ్యర్థాల బదిలీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ కేంద్రాలు అందుబాటులోకి వస్తే సైబరాబాద్ అంతటా నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల సేకరణ నుంచి రవాణా,ప్రాసెసింగ్,వనరులపునరుద్ధరణ వరకు సమగ్ర వ్యవస్థఏర్పడనుంది.నిర్మాణ రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కాంక్రీట్, ఇటుకలు, రాళ్లు, మట్టి తదితర వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోకుండా ఈ వ్యవస్థ కీలకంగా మారనుంది. పరిశుభ్రమైనసైబరాబాద్‌తోపాటుసుస్థిరపట్టణాభివృద్ధికి ఈ కేంద్రాలు దోహదపడనున్నాయని అధికారులు తెలిపారు.

## 11వ వార్డులో ఇంద్రమ్మ ఇల్లు ప్రారంభించిన కమిషనర్ సాహితీ రెడ్డి,





కొత్తూరు, ఆగస్టు 17 (తెలుగు జ్యోతి):

కొత్తూరు మున్సిపాలిటీ 11వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డితో కలిసి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి ఆడపడుచుకు సారే అందజేశారు. పేద ప్రజల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తోందని కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రరోళ్ల సురేందర్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గోవిందు నాయక్, కడెంపల్లి బాబు, పాశం కృష్ణ, తుప్పర బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వత్సవాయి మండలంలో ఎస్సీ అసైన్డ్ భూమి ఆక్రమణ కలకలం:

## దళారుల చేతుల్లో పేదల భూమి..

**బాధితులకు దక్కని న్యాయం.. నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు,**
**బ్యాంక్ రుణాల దందాపై సమగ్ర విచారణకు డిమాండ్!...**

వత్సవాయి ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:

వత్సవాయి మండల పరిధిలోని సర్వే నంబర్ 142/1లో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కుటుంబానికి ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైందన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. తమకు చెందిన భూమిని దళారులు ఆక్రమించి, అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవడమే కాకుండా, బ్యాంకుల నుంచి రుణాలు పొందుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బాధితుల కథనం ప్రకారం వివరాలు..**

ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన యేసుపోగు గురవయ్య, ఆయన కుమారుడు వెంకయ్య, మనవడు యేసోబుల కుటుంబ జీవనోపాధి కోసం ప్రభుత్వం గతంలో సర్వే నంబర్ 142/1లో సుమారు 1 ఎకరం (+.ఐ) భూమిని వ్యవసాయ అవసరాల నిమిత్తం కేటాయించి పట్టా మంజూరు చేసింది.?అయితే, ఈ భూమిపై కొందరు వ్యక్తులు అక్రమంగా హక్కులు సృష్టించుకుని, నిర్మాణాలు చేపడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా, హెచ్డీఎఫ్సీ వంటి ప్రముఖ బ్యాంకులలో ఈ భూమి పత్రాల ఆధారంగా రుణాలు కూడా పొందినట్లు తమకు సమాచారం ఉందంటున్నారు.”మా తాతల కాలం నుండి ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూమి ఇది. అధికారులు వెంటనే స్పందించి సర్వే జరిపి, మా భూమిని మాకు అప్పగించాలి.” ౧ --- బాధిత కుటుంబ సభ్యుల కన్నీటి పర్యంతం ?ఈ అక్రమ వ్యవహారంలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్థానిక సంస్థల పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సర్వే నంబర్ 142/1లో ప్రభుత్వ అసైన్మెంట్ రికార్డులు అసలు ఎవరి పేరు మీద ఉన్నాయి ప్రభుత్వ అసైన్డ్ భూమికి రిజిస్ట్రేషన్లు ఎలా సాధ్యమయ్యాయి ఏ ఆధార పత్రాలతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇవి జరిగాయిస్థానిక పంచాయతీ అధికారులు యజమాని వివరాలు తనిఖీ చేయకుండా నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారుహెచ్డీఎఫ్సీ వంటి బ్యాంకులు 'ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్', హక్కుల పత్రాలు సరిగా తనిఖీ చేయకుండా రుణాలు ఎలా మంజూరు చేశాయితక్షణ అధికారిక సర్వే: సర్వే నంబర్ 142/1 లోని భూమిని రెవెన్యూ యంత్రాంగం తక్షణమే సర్వే చేయించాలి.అసలు కేటాయింపు పట్టా రికార్డులను, లింక్ డాక్యుమెంట్లను బహిర్గతం చేయాలి.భూమిపై జరిగిన రిజిస్ట్రేషన్లు, బ్యాంక్ రుణాల వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలి.అక్రమ ఆక్రమణదారులపై, వారికి సహకరించిన అధికారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.బాధిత ఎస్సీ కుటుంబానికి వారి భూమిని తిరిగి ఇచ్చి పూర్తి హక్కులు కల్పించాలి.?సమగ్ర విచారణే శరణ్యం!పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములను దళారులు కబ్జా చేస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపితేనే ఈ భూ అక్రమ దందా వెనుక ఉన్న అసలు నిజాలు, నిందితుల పేర్లు వెలుగులోకి వస్తాయి.ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# ఓటర్ల జాబితా సవరణలో కృషి చేసిన వారికి ఘన సన్మానం

**జీడిమెట్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం**

తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల: ఆగస్టు 17

జీడిమెట్ల: ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అంకితభావంతో పనిచేసిన బూత్ స్థాయి ప్రతినిధులు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్ తదితరులు హాజరయ్యారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, బేకు శ్రీనివాస్, డీసీసీ కమిటీ సభ్యులు జాకీర్,




లక్ష్మి చౌదరి, గొరిగే బాలప్ప, మహిళా కాంగ్రెస్ నాయకులు సుజాత యాదవ్, సుజాత, పల్లవి, అశ్విని, రేవతి తదితరులు పాల్గొన్నారు.పెట్ బషీరాబాద్, పద్మనగర్, గణేష్‌నగర్, కుత్బుల్లాపూర్ డివిజన్లకు చెందిన బూత్ స్థాయి ప్రతినిధులు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధాకృష్ణ, గడ్డం రాజేందర్ రెడ్డి, పిట్ల ప్రవీణ్ ముదిరాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయ మన్నారు. ఓటర్ల వివరాల పరిశీలనతో పాటు అర్హులైన ఓటర్లకు సంబంధించిన ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ఇదే నిబద్ధత, సమన్వయం, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన కొత్త ఓటర్లను గుర్తించి వారి పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేయించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార పోస్టర్లు, వాల్ రైటింగ్స్‌పై ఉక్కుపాదం

**గాజులరామారం సర్కిల్‌లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

తెలుగు జ్యోతి న్యూస్ గాజులరామారం: ఆగస్టు 17

గాజులరామారం: నగరంలో పరిశుభ్రతను పరిరక్షించడంతో పాటు ప్రజా ప్రదేశాల సౌందర్యాన్ని కాపాడేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై అనధికారికంగా పోస్టర్లు, బ్యానర్లు, వాల్ రైటింగ్స్, కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడాన్ని అరికట్టేందుకు కఠిన నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చింది.ఆగస్టు 15, 2026 నుంచి అనుమతి లేని వాల్ పోస్టర్లు, రాతలు, ప్రకటనలు తదితరాలపై సంపూర్ణ నిషేధం అమల్లోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజా ప్రదేశాలను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసే అనధికార ప్రకటనల వల్ల నగర సౌందర్యం దెబ్బతినడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలు, పార్కులు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఫ్లైఓవర్లు, వంతెనలు, మెట్రో పిల్లర్లు, చెరువులు, ట్రాఫిక్ ఐలాండ్లు,




వారసత్వ కట్టడాలు తదితర ప్రాంతాలను అనధికార పోస్టర్లు, బ్యానర్లు, వాల్ రైటింగ్స్ నుంచి రక్షించేందుకు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ మేరకు గాజులరామారం సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేయడం లేదా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై రాతలు రాయడం వంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని గాజులరామారం ఉప కమిషనర్ యు. వెంకట్రాములు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిబంధనల మేరకు జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా ప్రదేశాల పరిశుభ్రత, నగర సౌందర్య పరిరక్షణకు ప్రజలు, వ్యాపార సంస్థలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు సహకరించాలని ఆయన కోరారు.అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్రకటనలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు తదితరాలను తొలగించడంతో పాటు నిబంధనలను క్రమం తప్పకుండా పర్యవేక్షించేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయు తంగా వ్యవహరించాలని ఉప కమిషనర్ యు. వెంకట్రాములు సూచించారు

# దూలపల్లిలో భూగర్భ జలాల దోపిడీకి చెక్ పెట్టాలి!

**అనుమతులు లేని బోర్లపై చర్యలకు డిమాండ్!**
**తాగునీటికి కటకట.. నీటి వ్యాపారంపై ఆరోపణలు!**
**అధికారులకు వినతిపత్రం అందజేసిన తెలంగాణ రక్షణ సేన నాయకులు!**
**దూలపల్లిలో అక్రమ బోర్ల కలకలం!**
**భూగర్భ జలాలను వాణిజ్యానికి తరలిస్తున్నారంటూ ఫిర్యాదు!**
**నీటి వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి!**
**అక్రమ బోర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్!**

తెలుగు జ్యోతి న్యూస్ దూలపల్లి: ఆగస్టు 17

దూలపల్లి: ఓవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు భూగర్భ జలాలను అక్రమంగా తోడేసి వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు దూలపల్లి ప్రాంతంలో కలకలం రేపుతున్నాయి. అనుమతులు లేకుండా బోర్లు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను తరలిస్తున్న వ్యవహారంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.దూలపల్లి ప్రాంతంలో ఇప్పటికే పలుచోట్ల నీటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అనుమతులు లేకుండా



బోర్లు వేసి భూగర్భ జలాలను పెద్ద మొత్తంలో తోడుతూ వాణిజ్యపరంగా విక్రయిస్తే భవిష్యత్తులో నీటి కొరత మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**అక్రమ బోర్లపై విచారణ జరపాలి**

అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్లను అధికారులు గుర్తించి, వాటికి అనుమతులు ఉన్నాయా? నిబంధన లకు అనుగుణంగా నీటి వెలికితీత జరుగుతోందా? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నీటి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందాల్సిన భూగర్భ జలాలను కొందరు వ్యాపార ప్రయోజనాల కోసం తరలించడం సరికాదని నాయకులు పేర్కొన్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి, అక్రమ నీటి వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.

ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎత్తారి మారయ్య, నియోజకవర్గ నాయకుడు రెడ్డబోయిన లవీర్ యాదవ్, దూలపల్లికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు యండమూరి రాజుతో పాటు దూలపల్లి గ్రామ ప్రజలు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

**నీటి హక్కుల కోసం పోరాటం**

భూగర్భ జలాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు అన్నారు. భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందుబాటులో ఉంచేందుకు అక్రమ నీటి వెలికితీతను అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దూలపల్లి ప్రజల నీటి సమస్యల పరిష్కారం కోసం, భూగర్భ జలాల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

అక్రమ బోర్లపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# సంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులుగా నియమించిన శివన్న గూడెం సర్పంచ్ వినోద్ రాథోడ్ నాయక్.

తెలుగు జ్యోతి దినపత్రిక 17 ఆగస్టు
సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డీ ప్రేమ్.

తెలంగాణ సర్పంచ్ ల సంఘం జేఏసీ అధ్యక్షులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మరియు తెలంగాణ సర్పంచ్ ల సంఘం జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ గారి చేతుల మీదుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది.బాధ్యతలు చేపట్టిన కొండాపూర్ మండలం శివన్న గూడెం సర్పంచ్ వినోద్ రాథోడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు సంగారెడ్డి జిల్లా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మరియు సర్పంచ్ మహేష్, గారకుర్తి మాజీ సర్పంచ్ అరవింద్ రెడ్డి సర్పంచ్ల ఫోరం జిల్లా నాయకులు, సర్పంచ్ నేనావత్ రామచంద్రనాయక్, ముని దేవునిపల్లి సర్పంచ్ డి కృష్ణ, ఉప సర్పంచ్ శంకర్ నాయక్ ,మరియు గ్రామ యువకులు జై సింగ్, ప్రశాంత్ ,విజయ్ ,అరుణ్, రాజు పాల్గొనడం జరిగింది.

నూతనంగా ఎన్నికైన శివన్న గూడెం సర్పంచ్ వినోద్ రాథోడ్ నాయక్ మాట్లాడుతూ నాకు సర్పంచ్ లా సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా పదవి బాధ్యతలు ఇచ్చిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు, తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ కు, మెదక్ జిల్లా సర్పంచులకు, నాతో పాటు వచ్చిన సర్పంచ్ లు మరియు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను సర్పంచ్ ల సమస్యల పైన జిల్లా అధికారుల దృష్టికి, స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి, జిల్లా మంత్రి దృష్టికి, జిల్లా ఇన్చార్జి మంత్రి దృష్టికి, అవసరమైతే తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, మరియు రాష్ట్ర తెలంగాణ సర్పంచ్ల వ్యవస్థాపక అధ్యక్షులు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుటకు ముందు ఉంటానని తెలియజేస్తున్నాను అన్నారు.



## బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



తెలుగు జ్యోతి న్యూస్ బౌరంపేట్ : ఆగస్టు 17

దుండిగల్: సిఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్‌లో శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కె.ఎం. పాండు సేవలు చిరస్మరణీయం: వీరారెడ్డి నరేందర్ రెడ్డి

**చింతల్‌లో ఘనంగా కె.ఎం. పాండు 81వ జయంతి వేడుకలు**

తెలుగు జ్యోతి న్యూస్ చింతల్ : ఆగస్టు 17




చింతల్: స్వర్గీయ మహానేత, బాపు కె.ఎం. పాండు 81వ జయంతిని పురస్కరించుకుని చింతల్ ప్రధాన రహదారిలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల 132వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి కె.ఎం. పాండు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కె.ఎం. పాండు ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సమాజ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా కె.ఎం. పాండు ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.కె.ఎం. పాండు ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని నరేందర్ రెడ్డి అన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుతూ ప్రజలకు అండగా నిలవడంతో పాటు, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.కె.ఎం. పాండు జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, ఆయన చేసిన సేవలను పలువురు నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేచుపాలెంలో ఘనంగా వర్షశ్రీ నూతన వస్త్ర బహుకరణ వేడుక...

**హాజరై చిన్నారికి ఆశీస్సులు అందజేసిన వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు...**

వత్సవాయి ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 17
తెలుగు జ్యోతి ప్రతినిధి:





వత్సవాయి మండలం దేచుపాలెం గ్రామంలో సోమవారం వర్షశ్రీ నూతన వస్త్ర బహుకరణ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన దివంగత కొత్తపల్లి వెంకన్న - రమాదేవి దంపతుల కుమార్తె వర్షశ్రీకి నిర్వహించిన ఈ వేడుకకు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఆయన చిన్నారి వర్షశ్రీకి అక్షతలు వేసి, వేద మంత్రోచ్ఛారణల నడుమ హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు.పాప ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో విద్యాబుద్ధుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు, కుటుంబ సభ్యులు తన్నీరు నాగేశ్వరరావును సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.సందడిగా మారిన వేడుక -- భారీగా పాల్గొన్న వైఎస్ఆర్ సీపీ శ్రేణులుగ్రామంలో నిర్వహించిన ఈ వేడుకకు పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, ప్రజలు భారీగా హాజరు కావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.?పాల్గొన్న ముఖ్య నాయకులు ?పతకముడి నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) వైఎస్ఆర్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు,బొల్లం నారాయణ ప్రసాద్ గ్రామ మాజీ సర్పంచ్,?పింగళి నరసింహారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి,గూడపాటి శేషగిరిరావు మండల రైతు విభాగ అధ్యక్షులు,రామిని ఉపేందర్ రెడ్డి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు,పతకముడి నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# పర్యావరణానికి హాని కలిగించే 'శ్రీ సాయిరామ్ లైఫ్ సైన్సెస్' పరిశ్రమ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలి

**పాఠశాలలు, జనావాసాల మధ్య విష రసాయన పరిశ్రమా? ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు!...**
**స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు...**

**జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగించే విధంగా ఏర్పాటు చేయాలని చూస్తున్న 'శ్రీ సాయిరామ్ లైఫ్ సైన్సెస్' పరిశ్రమ ప్రతిపాదనను భారతీయ జనతా పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోంది. స్థానిక ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణను పక్కనబెట్టి ఇటువంటి ప్రమాదకర పరిశ్రమలకు అనుమతులిస్తే ఊరుకునేది లేదని నాయకులు హెచ్చరించారు.?బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్ సూచనల మేరకు, జగ్గయ్యపేట మండల అధ్యక్షులు తిరుపతిరావు అధ్యక్షతన పార్టీ నాయకులు సంబంధిత అధికారి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.

ప్రజారోగ్యం,పర్యావరణానికే మా మొదటి ప్రాధాన్యత

**ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ**

పాఠశాలలు, జనావాసాల షేర్ మొహమ్మద్ పేట పరిధిలోని ఆర్.ఎస్. నెం. 47బీ, 47దీలలో ఈ పరిశ్రమను ప్రతిపాదించారు. దానికి అత్యంత సమీపంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు వేలాది మంది నివసించే నివాస ప్రాంతాలు ఉన్నాయి.

ఈ రసాయన పరిశ్రమ నుంచి వెలువడే విష వ్యర్థాలు, మురుగునీరు, గాలి కాలుష్యం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా విషతుల్యమయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల చుట్టుపక్కల ఉన్న సారవంతమైన వ్యవసాయ భూములు నాశనమవుతాయి.గత చేదు అనుభవాలు గతంలో ఇక్కడున్న 'గ్రీన్ టెక్ కెమికల్' కర్మాగారం వల్ల రామచంద్రంపేట, షేర్ మొహమ్మద్ పేట ప్రజలు పడిన నరకయాతనను ఎవరూ మరచిపోలేదని, మళ్లీ అటువంటి విష కర్మాగారాలను తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని డిమాండ్ చేశారు.?అధికారులకు బీజేపీ స్పష్టమైన హెచ్చరిక స్థానిక ప్రజల అభిప్రాయాలను, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకెళ్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. పర్యావరణ నిబంధనలు, చట్టాలను నూటికి నూరు శాతం పాటించిన తర్వాతే దీనిపై ముందడుగు వేయాలని, ఆలోగా ఈ ప్రతిపాదనను తక్షణమే నిలిపివేయాలని అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు



విఘాతం కలిగించే ఏ చర్యలనైనా పార్టీ పరంగా తీవ్రంగా నిరోధిస్తామని స్పష్టం చేశారు.?"ప్రజల ప్రయోజనాలు, వారి ఆరోగ్య పరిరక్షణే మా మొదటి ప్రాధాన్యత. రసాయన కాలుష్యంతో ప్రజల జీవితాలను నాశనం చేసే ఏ ప్రాజెక్టునైనా అడ్డుకొని తీరుతాం."?ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి వల్లపునేని గోవిందరావు, కంబాల గోపి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అన్నవరపు వెంకటేష్, ఆర్‌టీఐ కన్వీనర్ కంచర్ల నాగేందర్, యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి గోపి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్వకుంట పాఠశాల విద్యార్థులకు ప్రసాద్ ఉపాధ్యాయులు నోటు బుక్ లు పంపిణీ చేసినా ఉపాధ్యాయులు ప్రసాద్.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డీ ప్రేమ్.**



సంగారెడ్డి జిల్లా, కల్వకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్టేషనరీ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్ విద్యార్థులందరికీ నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిలతో ,కూడిన కిట్లను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువులో ఎవరు వెనుక పడొద్దు అని, ప్రతిరోజు క్రమం తప్పకుండా రాయడం అలవాటు చేసుకోండి అని తెలియజేశారు. మంచి అలవాట్లతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు అని విద్యార్థులకు తెలియజేశారు. మంచి అలవాట్లతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు అని విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీణ మేడం, ఉపాధ్యాయులు గోరక్ నాథ్, నీలావతి, ప్రసాద్ ఉపాధ్యాయులు, సేవా భవాని అందరూ అభినందించారు. స్టేషనరీ అందుకున్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. మీరు చేస్తున్న సేవలను కొనియాడారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి కేసీఆర్












**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టేను తొలగించాలి**
**ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్,**

**షాద్‌నగర్, ఆగస్టు 17 (తెలుగు జ్యోతి):**

పేద ప్రజల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తోందని ఆయన ఆరోపించారు. పేద మహిళల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఉన్న హైకోర్టు స్టేను తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేసిందన్నారు. తొలుత రూ.50 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభించిన ఈ పథకాన్ని అనంతరం రూ.75 వేలకు పెంచి, ఆ తర్వాత రూ.1.16 లక్షలకు పెంచి పేద కుటుంబాలకు అండగా నిలిచిందని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం భారంగా మారకుండా కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయాన్ని రూ.2 లక్షలకు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని అంజయ్య యాదవ్ గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకపోవడంతో పేదల సంక్షేమానికి సంబంధించిన పథకాల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పేదింటి ఆడబిడ్డలకు రూ.1 లక్ష నగదు, తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చిందని అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం బంగారం ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో పేద కుటుంబాలు తులం బంగారం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. తులం బంగారం ఇవ్వడం సాధ్యం కాకపోయినా కనీసం పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని ఆయన కోరారు. పథకాల అమలుకు అడ్డంకిగా ఉన్న న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని, హైకోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించి స్టే తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమం కోసం గతంలో అమలు చేసిన పథకాలను కొనసాగించడంతో పాటు, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక ఇబ్బందులతో నిలిచిపోకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. పథకాల అమలులో జాప్యం చేయకుండా అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. హైకోర్టు స్టే అంశాన్ని పరిష్కరించి పథకాలను యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, షాద్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, కొత్తూరు మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, షాద్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్, కొత్తూరు మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత శ్రీనివాస్, కొత్తూరు మండలం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, నందిగామ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నోముల పద్మా రెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, మాధవి గోపాల్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు కడాల శ్రీశైలం, సర్పంచులు జట్ట కుమార్, జట్ట లావణ్య రమేష్, మాజీ సర్పంచులు బండి నీలమ్మ రాజు, శ్రావణ్ పట్వారి, షాద్నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు షాద్నగర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీలు మాజీ జడ్పిటిసిలు వివిధ సర్పంచులు మాజీ సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మండల కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గరుడ పంచమి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ -- ఘనంగా సన్మానించిన అర్చకులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**షాద్‌నగర్, ఆగస్టు 17 (తెలుగు జ్యోతి):**

గరుడ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. గరుడ పంచమి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గరుడ పంచమి విశిష్టతను పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రజలందరికీ గరుడ పంచమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, మాజీ



ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై నాయకులు, ఆలయ నిర్వాహకులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గరుడ పంచమి పర్వదినం భక్తులకు ఎంతో పవిత్రమైనదని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవాభావం పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి తన



వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వేశ్వర్, కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కేకే కృష్ణ, సాయిఈశ్వర్ రెడ్డి, ఒగ్గు కిషోర్, కుమార్ గౌడ్, రాం భూపాల్, జాంగారి రవి, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, మాజీ కౌన్సిలర్ ప్రతాపరెడ్డి, కానుగు అనంతయ్య, పలభట్ల బాలరాజ్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి, లింగారెడ్డి గూడ ఉపసర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ జాబ్స్ పేరిట మోసాలు -- అప్రమత్తంగా ఉండండి!...







**వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు హెచ్చరిక...**

**వత్సవాయి, ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 17 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

వత్సవాయి: "ఇంట్లోనే కూర్చుని రోజుకు వేల రూపాయలు సంపాదించండి"," యూట్యూబ్ వీడియోలకు లైక్ కొట్టి, రివ్యూలు రాస్తే చాలు డబ్బులొస్తాయి" అంటూ వచ్చే ఆన్‌లైన్ మెసేజ్‌లను నమ్మి మోసపోవద్దని వత్సవాయి సబ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు ప్రజలను హెచ్చరించారు. ఇటీవల విస్తృతంగా జరుగుతున్న 'టాస్క్ బేస్డ్ సైబర్ మోసాల' పట్ల తీవ్ర అప్రమత్తత అవసరమని ఆయన పేర్కొన్నారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లలో పార్ట్‌టైమ్ జాబ్స్ పేరుతో నకిలీ ఆఫర్లు పంపుతారు. మొదట చిన్న చిన్న టాస్క్‌లు ఇచ్చి, వాగ్దానం చేసినట్లుగానే చిన్న మొత్తంలో లాభాలు పంపి బాధితుల్లో నమ్మకం కలిగిస్తారు. నమ్మకం కుదిరిన తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్) పెట్టించి, ఆపై ఆ డబ్బును ఉపసంహరించుకోవడానికి వీలు లేకుండా అకౌంట్లను బ్లాక్ చేసి మోసం చేస్తారు. డబ్బు కడితేనే ఉద్యోగం లేదా లాభాలు వస్తాయనే ఆఫర్లను అస్సలు నమ్మకండి. గుర్తుతెలియని వ్యక్తులు వాట్సాప్, టెలిగ్రామ్‌లలో పంపే యాప్‌లు, లింకులను క్లిక్ చేయవద్దు, డౌన్‌లోడ్ చేయవద్దు. మీ బ్యాంక్ ఖాతా వివరాలు, యూపీఐ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వీడియో లైక్స్, రేటింగ్స్, రివ్యూల ఆధారంగా ఆదాయం వస్తుందనే ప్రచారాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండండి.? మీరు ఏమాత్రం సైబర్ మోసానికి గురైనా కాలయాపన చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ కాల్ సెంటర్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. లేదా అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్ లో నమోదు చేయాలని ఎస్ఐ సూచించారు.? ఈ సమాచారాన్ని మీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు షేర్ చేసి సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని కోరారు.

# సర్వేనెంబర్ 23 ప్రభుత్వ భూమిని కాపాడండి

**సర్వే నెంబర్ 23లో డీసీపీ కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని రక్షించాలి... ఆకుల సతీష్ ముదిరాజ్**

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 17**

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 23లో డీసీపీ కార్యాలయం కోసం గతంలో కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ స్థలానికి తక్షణమే అడ్వాన్స్ పొజిషన్ ఇచ్చి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించాలని ఆకుల సతీష్ టీమ్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. డీసీపీ కార్యాలయం కోసం కేటాయించిన ఈ విలువైన ప్రభుత్వ స్థలాన్ని రోడ్డు పేరుతో ఇతర నిర్మాణాలకు, ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన నిర్మాణాలకు అప్రోచ్ రోడ్‌గా ఉపయోగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో సిఎంసి కమిషనర్ ఒత్తిడి మేరకు వ్యవహరించడం, కలెక్టర్ ఆ ఆదేశాలను అమలు చేయడం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన రెండు ఎకరాల స్థలాన్ని ఇతరుల నిర్మాణాలకు ఉపయోగించకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. డీసీపీ కార్యాలయం వంటి ప్రజా భద్రతకు సంబంధించిన కీలక ప్రభుత్వ కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, వారంలోపు స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, అడ్వాన్స్ పొజిషన్ కల్పించి ప్రభుత్వ ఆస్తిని రక్షించాలని కోరారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే, శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ఆకుల సతీష్ టీమ్ హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, నిబంధనల ప్రకారం వ్యవహరించి సర్వే నెంబర్ 23లోని రెండు ఎకరాల స్థలాన్ని డీసీపీ కార్యాలయం కోసం కాపాడాలని ఆకుల సతీష్ ముదిరాజ్ అధికారులను డిమాండ్ చేశారు.





## ప్రతి అక్షరం ఓ మహేంద్రజాలమే..



**నాడు సమాజ సేవకుడిగా.. నేడు సాహితీ సేవకుడిగా.బహుముఖ ప్రజ్ఞాశాలి చెంది మహేందర్ రెడ్డి..**
**జర్నలిస్ట్ కేపీ ప్రశంస..**

జర్నలిస్ట్ కేపీకి పుస్తకాన్ని, మెమెంటోను అందించిన చెంది మహేందర్ రెడ్డి..

తాను చెప్పాలనుకున్న విషయాన్ని అతి సున్నితమైన మాటల్లో అందరికీ అర్థమయ్యేలా చెపుతూనే తన అక్షరం మహేంద్రజాలంతో సమాజానికి సందేశాన్ని అందించాలని జర్నలిస్ట్ కేపీ సీనియర్ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డిని కొనియాడారు. సమాజానికి సందేశాన్ని అందించే దిశగా సీనియర్ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి రచించిన నాడు- నేడు పుస్తకాన్ని, మెమెంటోను సోమవారం జర్నలిస్ట్ కేపీ ఇంటికి వెళ్లి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం జర్నలిస్ట్ కేపీ కూడా చెంది మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కర సేవకుడిగా, బిజెపి నాయకుడిగా, సీనియర్ న్యాయవాదిగా గుర్తింపును సాధించడమే కాకుండా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా చెంది తనదైన ముద్ర వేశారని ప్రశంసించారు. ఇప్పుడు ఆయన సాహితీ రంగంలో కూడా అడుగుపెట్టి మహేంద్ర శ్రీ పేరిట సందేశాత్మక కవితలను జనంలోకి తీసుకువెళ్లడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన ఇలాంటి మంచి సాహిత్యాన్ని జనం కోసం అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అక్షర చైతన్యం సమాజంలో ఎంతో మార్పు తెస్తుందని, అలాంటి మార్పు తీసుకువచ్చేందుకు ఇలాంటి సాహితీవేత్తల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నాడు- నేడు పుస్తకంలో ప్రతి అక్షరం ఒక ఆణిముత్యం అని అభినందించారు. భవిష్యత్తులోనూ ఆయన నుంచి మంచి పుస్తకాలను ఆశిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మెగా యూత్ ఫోర్స్ ఆమదాలవలస యోజకవర్గ కన్వీనర్‌గా "కోరుకొండ " నియామకం

**యూత్ ఫోర్స్‌ను మరింత బలోపేతం చేస్తాం ....**
**హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు...**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

మెగా యూత్ ఫోర్స్ ఆమదాలవలస నియోజకవర్గ కన్వీనర్‌గా కోరుకొండ మల్లేశ్వర రావు (కే ఎం ఆర్ )నియమితులైన సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు, కార్యకర్తలు, యువత హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోరుకొండ మల్లేశ్వర రావు కి అప్పగించిన ఈ కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఆమదాలవలస నియోజకవర్గంలో మెగా యూత్ ఫోర్స్‌ను మరింత బలోపేతం చేసి, యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి, సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన నాయకత్వంలో మెగా యూత్ ఫోర్స్ నియోజకవర్గంలో మరింత బలంగా, సమర్థవంతంగా ముందుకు సాగి, యువతకు మరిన్ని అవకాశాలు మరియు సేవా కార్యక్రమాలను అందిస్తూ సంస్థకు మంచి పేరు, గుర్తింపు తీసుకురావాలని వారు కోరుకున్నారు. అలాగే కోరుకొండ మల్లేశ్వర రావు (కే ఎన్ ఆర్) నాయకత్వంలో మెగా యూత్ ఫోర్స్ ఆమదాలవలస నియోజకవర్గంలో మరింత పటిష్టంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ, ఆయన నూతన బాధ్యతలు విజయవంతంగా కొనసాగాలని మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్య, వైద్యానికి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

చేయకున్నా అలాంటి కొడుకును తెలంగాణకు ఇచ్చినందుకు నాకు మేలు జరిగింది. నీ (కేసీఆర్) కొడుకు అట్లనే ఉండాలి.. అబద్ధాలు చెప్పాలి. అప్పుడే నిజాలు ప్రజలకు అర్థమవుతాయి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 1,082 పడకల (సూపర్ స్పెషాలిటీ) డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్)ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

**మీ ఫాంహౌస్‌లు ఏమైనా ఆగాయా?**

'కేసీఆర్‌కు ఎర్రవల్లిలో వెయ్యి ఎకరాల్లో ఫాంహౌస్.. ఆయన కుమారుడికి జన్వాడలో వంద ఎకరాల్లో ఫాంహౌస్.. ఆయన చెల్లికి శంకర్‌పల్లిలో 50 ఎకరాల్లో, బావ మొయినాబాద్‌లో 20 ఎకరాల్లో ఫాంహౌస్ కట్టుకున్నారు. అందులో ఏదైనా ఆగిందా? పేదల ఆస్పత్రులు ఏవైనా పూర్తి చేశారా? ఇంత కూడా ఆత్మపరిశీలన చేయకుండా సమాజం గమనిస్తుందని సిగ్గు పడకుండా నోటికొచ్చిన అబద్ధాలు చెప్పి బతకాలను కుంటున్నారు. ఇకనైనా మీ బుద్ధి మారాలి. కరువు రావాలని అఘోర దీక్షలు, రైతులు చచ్చిపోవాలని చేతబడులు చేయించడం మానాలి. మీరు సంపాదించిన రూ. లక్ష కోట్లలో నియోజకవర్గానికి రూ. 10 కోట్లో లేదా రూ. 20 కోట్లో ఖర్చు చేస్తే.. నల్లమల, ఆదిలాబాద్ అడవుల్లో సేవలందిస్తే మీరు చేసిన పాపాలు తగ్గుతాయి'అని సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**విద్య, వైద్యానికి ప్రాధాన్యం..**

ప్రజాపాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం, అభివృద్ధిని ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నామని సీఎం రేవంత్ చెప్పారు. ఇప్పటివరకు 16 వేల మంది వైద్య సిబ్బందిని నియమించామన్నారు. వైద్యంపై ఖర్చును సంక్షేమం, ఖర్చు కింద చూడటం లేదని.. భవిష్యత్తు కోసం పెట్టుబడి పెడిగా చూస్తున్నామని తెలిపారు. 'ప్రస్తుతం విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారాయి. పేదలు కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరితే ఆస్తులమ్మినా సరిపోక కిడ్నీలు అమ్ముకొనే పరిస్థితి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అవగాహనతో ప్రజలకు ఉచిత, నాణ్యమైన వైద్యం అందించాలని నిర్ణయించింది. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే గుండె, కిడ్నీ బాగుండాలి. ఇందులో భాగంగానే మర్రి చెన్నారెడ్డి పేరుమీద వైద్య సాయం అందుబాటులోకి తెచ్చాం'అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 32 నెలల పాలనలో ఆరోగ్యశ్రీ కోసం రూ. 2,700 కోట్లు కేటాయించామని, సీఎంఆర్ఎఫ్ రూ. 2,526 కోట్లు ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. ప్రజాప్రభుత్వంలో వైద్యం కోసం రూ. 21,800 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.

**10 వేల పడకలు అందుబాటులోకి..**

రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యంతో ప్రభుత్వ ఆస్పత్రులను నిర్మిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గోషామహల్‌లో 2 వేల పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నామని చెప్పారు. వచ్చే ఏడాదిన్నరలోగా.. 2027 డిసెంబర్ 9 నాటికి ఉస్మానియా ఆస్పత్రి, ఎల్బీ నగర్‌లో, అల్వాల్‌లో ఇలా ప్రతి ఆరు నెలలకో ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభిస్తామని చెప్పారు. దీనివల్ల 10 వేల ఆసుపత్రి పడకలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఆయా ప్రభుత్వ ఆస్పత్రులను నిమ్స్, ఎయిమ్స్‌తో పోటీ పడి సేవలందించేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. రోగులకు ఉచిత భోజనం, రోగుల సహాయకులకు డార్మిటరీలు, ఇతర వసతులు కల్పిస్తామని వివరించారు.

**అదనంగా పనిచేసే వైద్యులకు ఇన్సెంటివ్‌లు**

ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులను అదనపు సమయం పనిచేయాల్సిందిగా సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అలా పని చేసే వారికి ఇన్సెంటివ్‌లు ఇస్తామన్నారు. ప్రభుత్వ వైద్యుల నైపుణ్యాన్ని, నేర్పరితనాన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేరే పేషెంట్ల కోసం ఉపయోగించుకోవాలని.. ప్రభుత్వం ఇన్సెంటివ్‌లు ఇవ్వకపోవడం వల్ల వారు ప్రైవేటు ప్రాక్టీస్ చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అందువల్ల ఉన్నతాధికారులు ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కష్టం వస్తే తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ అన్న అండగా ఉన్నాడన్న విశ్వాసం ప్రజలకు కల్పించాలని చెప్పారు. అంతకుముందు టిమ్స్ ఆస్పత్రిలో వార్డులు, ఓపీ, ఓటీలలో సహచర మంత్రులు, అధికారులతో కలిసి సీఎం కలియతిరిగారు. సిబ్బందితో మాట్లాడారు. ఒక్కో వార్డును ఒక్కో మంత్రి, ఎమ్మెల్యేతో ప్రారంభోత్సవం చేయించారు. సురక్షిత ఆహారం, నాణ్యమైన మందులే లక్ష్యంగా టీజీ సేఫ్, ఆరోగ్య దీపిక పాలిక్లినిక్‌లను ప్రారంభించారు.

**కోటి కుటుంబాలకు ఆరోగ్యశ్రీ: డిప్యూటీ సీఎం భట్టి**

రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు ఏడాదికి రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్రంలో 2023 నుంచి రూ. 8,923 కోట్లను ఆస్పత్రుల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. 'కానీ మేం చేసిన ప్రతి పని తామే చేశామని చెప్పుకొనే తప్పుడు సంస్కృతితో సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేసుకునే ప్రతిపక్షం రాష్ట్రంలో తిరుగుతోంది'అని బట్టి విమర్శించారు. ప్రజారోగ్యం కోసం అక్టోబర్ నుంచి జులై వరకు యాక్సలరేటెడ్ పేమెంట్స్ చేయాలనే ఆలోచనతో రూ. 1,452 కోట్లు నిధులు కేటాయించినట్లు చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రజారోగ్యం కోసం ఖర్చు చేసింది రూ. 70 కోట్లు మాత్రమేనన్నారు.

**పేదల ఆరోగ్య రక్షణ మా ప్రభుత్వానిది: మంత్రి దామోదర**

పేదల ఆరోగ్య రక్షణ తమ ప్రభుత్వానిదేనని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ కింద రూ. కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల వరకు బలోపతం చేశామని తెలిపారు. గాంధీ, పేట్లబురుజు ఆస్పత్రుల్లో ఉచితంగా ఐవీఎఫ్ సేవలు అందిస్తున్నామని.. రాబోయే పదేళ్లలో తలసేమియారహిత రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని లక్ష్యంగా పెటుకున్నామని మంత్రి దామోదర తెలిపారు. మూడు టిమ్స్ ఆస్పత్రులతోపాటు నిమ్స్, ప్రతి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో 100 పడకలను ఇంటర్నేషనల్ బెడ్స్ వింగ్ కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ప్రొ.కోదండరాం, బల్మూరి వెంకట్, రహమత్ బేగ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, టిమ్స్, నిమ్స్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్' ముసాయిదా జాబితా విడుదల

-మొదటిపేజీ తరువాయి

షిఫ్టింగ్, అబ్సెంట్, ఇతరులు 57లక్షల 46వేల 803మంది ఉన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఓటర్ల జాబితాలో నమోదు చేసుకున్న 6.70లక్షల మంది మందికి పైగా ఉన్నారు.

**92 లక్షల మందికి నోటీసులు**

ఇతర రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉండి లేదా 10వ తేదీ లోపు ఎన్యుమరేషన్ పత్రాన్ని తిరిగి ఇవ్వకపోవడం, లేదా ఓటరుగా రిజిస్ట్రర్ చేసుకోవడానికి ఓటరు ఆసక్తి చూపించకపోవడం లాంటి కారణాలు ఎన్నికల అధికారులు చూపిస్తున్నారు. అర్హత గల ఓటర్లు ఫారం 6 ద్వారా డిక్లరేషన్ ఇచ్చి తమ ఓటును పొందొచ్చని చెబుతున్నారు. ముసాయిదా జాబితాలోని 2కోట్ల 64లక్షల మంది ఓటర్లలో 92లక్షల మందికి నోటీసులివ్వాలని ఎన్నికల అధికారులు నిర్ణయించారు.

ఇందులో అనామలీస్, నో మ్యాపింగ్ వంటి కారణాలతో నోటీసులివ్వనున్నారు. ముసాయిదా జాబితాకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. నోటీసులు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. గడువు తక్కువగా ఉందని దీన్ని పెంచాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రధాన ఎన్నికల అధికారిని కోరారు.

**ఆ పత్రాల్లో ఏదో ఒకటి సబ్‌మిట్ చేస్తే చాలు**

నోటీసులు జారీ చేయనున్న 92 లక్షల మందిలో 60లక్షల మందికి పైగా ఓటర్లు అనామలీస్‌గా గుర్తించారు. 2002 లో ఓటు వివరాలు సమర్పించినప్పటికీ సమాచారం సరిగ్గా లేకపోవడంతో ధ్రువీకరణ కోసం వాళ్లకు నోటీసులు జారీ చేస్తున్నారు. మిగతా 32 లక్షల మంది ఓటర్లు 2002 వివరాలు సమర్పించలేదు. వాళ్ల కుటుంబ సభ్యుల వివరాలు పొందుపర్చలేదు. వీళ్లందరినీ అన్ మ్యాపింగ్ కింద పేర్కొన్నారు. వీళ్లందరికీ సెప్టెంబర్ 16వ తేదీ వరకు బీఎల్?వోల ద్వారా నోటీసులు జారీ చేయనున్నారు. అక్టోబర్ 15వ తేదీ వరకు వీటిపై అభ్యంతరాలు, వివరణ తీసుకోనున్నారు. నోటీసులు వస్తే దానికింద కేంద్రం ఇది వరకే సూచించిన 11 పత్రాల్లో ఏదో ఒకదాన్ని సమర్పిస్తే సరిపోతుందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

నోటీసులు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా ఓ ఒక్క ఓటును కూడా ముసాయిదా జాబితాలో నుంచి తొలగించమని ఎన్నికల అధికారులు చెబుతున్నారు. నోటీసు ఇచ్చి దర్యాప్తు



చేసి సరైన కారణాలు చూపిన తర్వాతనే ఓటు తొలగింపు ఉంటుందంటున్నారు. ముసాయిదా జాబితాలో ఓటు తొలిగింపు సంతృప్తికరంగా లేకపోతే సదరు ఓటరు జిల్లా ఎన్నికల అధికారి వద్ద కూడా అప్పీలు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వివరించారు.

సర్ జాబితాలో మీ పేరుందో లేదో చెక్ చేసుకోవడానికి ఈ లింక్‌పై క్లిక్ చేసి తెలుసుకోండి

**సర్ డ్రాఫ్ట్ జాబితాలో మీ పేరుందో లేదో ఇలా చెక్ చేసుకోండి :**

'సర్' డ్రాఫ్ట్ జాబితాను ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ముసాయిదా జాబితాలో ఓటు ఉందో లేదో తెలుసుకోవడం ఎలా అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ముందుగా ఎన్నికల కమిషన్ అధికారిక వెబ్‌సైట్ https://www.eci.gov.in/ వెబ్‌సైట్‌ను సందర్శించండి

అక్కడ డిస్‌ప్లే అవుతున్న ఆప్షన్లలో ఎస్ఐఆర్-2026 డౌన్‌లోడ్ ఎలక్టోరల్ రోల్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి

ఆ తర్వాత ఓపెన్ అయ్యే విండోలో మీ రాష్ట్రాన్ని ఎంచుకోవాలి

తర్వాత మీ జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం, లాంగ్వేజ్?ను ఎంపిక చేసుకోవాలి

పై విధంగా చేసిన తర్వాత మీకు ఓటరు జాబితాలు వరుసక్రమంలో కనిపిస్తాయి

అందులో మీ పార్ట్?నంబర్, పేరు వివరాలు సెలక్ట్? చేసి పైనున్న క్యాప్చాకోడ్ ఎంటర్ చేయాలి

డౌన్‌లోడ్ ఆప్షన్‌పై క్లిక్ చేయగానే మీ ఓటరు జాబితా పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ అవుతాయి

దాంట్లో మీ సీరియల్ నంబర్‌తో లేదా మీ పేరుతో చెక్? చేసుకోవచ్చు.

రాజకీయపార్టీల ప్రతినిధులతో ఎన్నికల సీఈవో సమావేశం : ఓటరు ముసాయిదా జాబితా విడుదల నేపథ్యంలో పలు రాజకీయపార్టీల ప్రతినిధులతో తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సర్ ప్రక్రియలో తదుపరి కార్యచరణపై సీఈవో సుదర్శన్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు హాజరయ్యారు. సర్? ప్రక్రియలో పార్టీలు చేపట్టాల్సిన తదుపరి కార్యచరణపై సుదర్శన్? రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు.

# కరీంనగర్ డెయిరీ పేరు మార్పుపై పాడి రైతుల ఆందోళన

**కరీంనగర్ :** సమస్యలతోపాటు రికార్డుల్లో కరీంనగర్ డెయిరీ పేరు మార్పుపై పాడి రైతాంగం కదం తొక్కింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు, ఫ్లెక్సీలు, కళాకారుల ఆట, పాటలు, డప్పు చప్పుళ్లతో నిరసన వ్యక్తం చేసింది. కరీంనగర్ పద్మనగర్‌లోని కరీంనగర్ డెయిరీ నుంచి కలెక్టరేట్ వరకు వేలాదిమంది పాదయాత్ర నిర్వ హించి నినాదాలతో హోరెత్తించారు. కలెక్టర్ చి త్రామిశ్రాకు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ సీహెచ్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ పాడి రైతులతో నడిచే కరీంనగర్ డెయిరీని ప్రోత్సహించాల్సిందిపోయి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగుతోందన్నారు. సర్వే నంబర్ 194లో 22.18 ఎకరాలు కరీంనగర్ డెయిరీ భూములుండగా అందులోని 11.32 ఎకరాలను కో ఆపరేటివ్ ఫెడరేషన్ పేరిట మార్చడం దుర్మార్గమని మండిపడ్డారు. 2018 వరకు లీటరుకు రూ.4 ఇన్సెంటివ్ ఇచ్చారని, ఎనిమిదేళ్లుగా ఇవ్వకపోవడం శోచనీయమ న్నారు. భూములను వెంటనే డెయిరీ పేరిట మార్చాలని డిమాండ్ చేశారు. టెండర్లలోనూ డెయిరీకి అన్యాయం చేశారని, లీటరు రూ.62కు ఇస్తామని టెండర్ వేస్తే లీటరుకు రూ.64.50కి ఇస్తామన్న ఫెడరేషన్‌కు ఇచ్చారని, అలాగే దేవాలయాలకు రూ.600కు ఇస్తామని డెయిరీ చెబితే.. రూ.609కి ఇస్తామన్న ఫెడరేషన్‌కు ఇచ్చారని, ఇది కక్షపూరిత చర్య కాదా? అని రాజేశ్వర్‌రావు ప్రశ్నించారు. ఈ ఆందోళన ఆరంభం మాత్రమేనని, ప్రభుత్వం స్పందించని క్రమంలో లక్షమంది రైతులతో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



డెయిరీ పాలకవర్గంతోపాటు సుమారు 4 వేల మంది పాడి రైతులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ రేసులో ఆ ముగ్గురు!

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు చోటు దక్కలేదు. అయితే ఈ 'విరుగుట' వెనుక బీజేపీ అధిష్టానం ఒక పెద్ద 'పెరుగుట' వ్యూహాన్నే అమలు చేస్తోందన్న విశ్లేషణలు ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

**ముందే సంకేతాలు అందాయా?**

ఇటీవల ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ తెలంగాణ ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో జాతీయ కమిటీ పునర్వ్యవస్థీకరణ, రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ భేటీలోనే కొత్త జాతీయ బృందంలో తెలంగాణ నేతలకు చోటు ఉండకుపోవచ్చనే సంకేతాలు ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై దృష్టి?**

జాతీయ కమిటీలో తెలంగాణకు పదవులు దక్కకపోవడానికి త్వరలో జరగబోయే కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణే ప్రధాన కారణమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రెండు పదవులు నిర్వహించేందుకు వీల్లేదు. జాతీయ కార్యవర్గ పదవుల కంటే కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రానికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచనతోనే అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. తెలంగాణ నుంచి ఒకరిద్దరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది.

**మంత్రివర్గ రేసులో ఆ ముగ్గురు!**

కేంద్ర కేబినెట్ రేసులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందుర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేశ్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బీసీ సామాజికవర్గానికి చెందిన ఈటల సీనియర్ నేత కావడం, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండటంతో ఆయనకు బెర్త్ ఖాయమనే ప్రచారం సాగుతోంది. అలాగే నిజామాబాద్‌లో వరుసగా రెండోసారి గెలిచి బలమైన నాయకుడిగా ఎదిగిన అర్వింద్‌కు అవకాశం ఇవ్వడం ద్వారా ఉత్తర తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయొచ్చని అధిష్టానం భామిస్తుున్నట్లు చర్చ నడుస్తోంది. ఇక గిరిజన సామాజిక వర్గానికి ప్రాయితునిధ్యం వహిస్తున్న గోడెం నగేశ్‌కు అవకాశం ఇస్తే సామాుజిక సమీకరణలు కలసి వస్తాయని పార్టీ ఆలోచిస్తోంది.

## నిషేధిత భూములపై టోల్‌ఫ్రీ



తెలంగాణలో 22(ఏ) నిషేధిత భూముల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కమిటీ వారానికి ఒకసారి సమావేశమై నిషేధిత భూముల దరఖాస్తులు, ఇతర సమస్యలను సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటుందని వెల్లడించారు. నిషేధిత భూములపై పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను 15 రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాల్లో 22(ఏ) సమస్య ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించిన మంత్రి, మొత్తం 750 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. నిషేధిత భూములపై సమాచారానికి టోల్‌ఫ్రీ నంబరు 1800 5994788 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

22(ఖ)పై సోమవారం సచివాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్‌రిజిస్ట్రార్లతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉన్నతస్థాయి కమిటీ వారానికోసారి సమావేశమై దరఖాస్తులు, ఇతర సమస్యలపై సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి వివరించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఈ నాలుగు జిల్లాల్లోనే సమస్య ఎక్కువగా ఉందని, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలో 511 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

**నిషేధిత భూములపై టోల్‌ఫ్రీ**

వీటితోపాటు మిగిలిన జిల్లాల్లో 22(ఏ) దరఖాస్తులన్నింటినీ ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇందుకోసం అవసరమైతే స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలంటూ సూచించినట్లు మంత్రి పొంగులేటి చెప్పారు. నిషేధిత భూములపై సమాచారానికి టోల్‌ఫ్రీ నంబరు 1800 5994788ను ఏర్పాటు చేశామని, ఎవరైనా దీనికి సమాచారం పంపినా కనీసం 3 రోజుల్లో సమాధానం అందుతుందని, పరిష్కారానికి చర్యలు చేపడతారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేని కేసుల్లో ఎందుకు చేయలేమో? ప్రజలకు స్పష్టమైన కారణం చెప్పాలని అధికారులకు సూచించారు.

రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినట్లయితే నిబంధనల ప్రకారం తిరిగి వారికి చెల్లించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని భూదాన్ భూములు, వాటికి సంబంధించిన పెండింగ్ సమస్యలు, వివాదాలు, పరిష్కార మార్గాలపై సమగ్ర నివేదిక రూపొందిస్తామని తెలిపారు. యూఎల్‌సీ(అర్బన్ ల్యాండ్ సీలింగ్) జాబితాను సరిచేస్తున్నామని, అసలైన హక్కుదారులకు న్యాయం చేస్తూ మరో రెండు రోజుల్లో తగు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు.

**సూపర్ ఇంపోజ్ చేసే సమయంలో సమస్యలు**

హైదరాబాద్ జిల్లాలో ఒక ఆస్తికి సర్వే శాఖ నుంచి టీఎస్ఎల్ఆర్, సర్వే నంబర్లు ఇవ్వగా, అదే ఆస్తికి జీహెచ్ఎంసీ కూడా ఇచ్చిందని, ఈ రెండింటినీ సూపర్ ఇంపోజ్ చేసే సమయంలో సమస్యలు ఏర్పడ్డాయని, వీటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి శ్రీనివాస రెడ్డి వివరించారు. రంగారెడ్డి జిల్లాలో 12 ఎకరాల భూమి ఉంటే అందులో రెండు ఎకరాలు భూదాన్ భూములు ఉండగా, మొత్తం 12 ఎకరాలను 22(ఖ)లో పెట్టడంతో సమస్య ఉత్పన్నమైనట్లు తెలిపారు. అదేవిధంగా కొన్ని దేవాదాయ, అటవీ భూములు కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయని, జియో ట్యాగింగ్ ద్వారా అసలు స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసి మిగిలిన భూములను ఫ్రీహోల్డ్ చేయాలంటూ ఆదేశించినట్లు తెలిపారు. గతంలో హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అప్పట్లో అధికారులు నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలను వదిలేయడంతో అవి నేటికీ నిషేధిత జాబితాలో ఉండిపోయాయన్నారు. అధికారుల చర్యలతో సామాన్యులు కూడా ఇబ్బంది పడినట్లు ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి ప్రజలకు 22(ఖ) విషయంలో క్షమాపణలు చెప్పారు. అయితే అధికారులపై నెపం నెట్టి తమ ప్రభుత్వం ఈ సమస్యను ప్రజలపై వదిలేయడం లేదని, దీనిని పరిష్కరించే బాధ్యత కూడా తానే తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. నిషేధిత భూముల పేరిట అసలైన యజమానులకు ఎటువంటి అన్యాయం జరగదని మంత్రి హామీ ఇచ్చారు. ఓ వైపు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూనే భవిష్యత్తులో ఎటువంటి పొరపాట్లు జరగనివ్వబోమని వెల్లడించారు.

పరిశీలించి నిర్ణయం : సీఎస్-7, సీఎస్-14కు సంబంధించి కొన్ని దశాబ్దాలుగా కోర్టు కేసుల్లో మగ్గుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు కోర్టులో విచారణలు నడుస్తుండగానే మరోవైపు కొన్ని చోట్ల రెగ్యులరైజేషన్ జరిగిందని వీటన్నింటినీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లోని ఆల్విన్, ఆజ్‌బెస్టాస్ కాలనీల్లోని ప్రైవేటు భూములను విభజించి అక్కడ రిజిస్ట్రేషన్లకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 511 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మిగిలిన జిల్లాల్లో ఉన్న 22(ఖ) దరఖాస్తులన్నింటినీ ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు. "హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి ఈ నాలుగు జిల్లాల్లోని ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని 750 మంది దరఖాస్తులు ఇచ్చారు. ప్రైవేటు ఆస్తులకు ఆటంకం కలిగించవద్దనేదే ఈ ప్రభుత్వం ముఖ్య ఆలోచన. 6 వేలకు పైగా కేసులు హైకోర్టులో ఉన్నాయి. న్యాయబద్ధమైన దరఖాస్తులను పరిష్కరిస్తాం. అధికారుల వల్ల ఆన్?లైన్? చేసేటప్పుడు కొన్ని ప్రైవేటు ఆస్తులు నిషేధిత జాబితాలో చేరాయి. అందుకు వారి తరఫున రాష్ట్రప్రజలను క్షమాపణ కోరుతున్నా" -పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

# పేదెంటి ఆడబిడ్డల ఆత్మకారం వానికి ప్రత్యేకమైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను రద్దు చేసే కుట్రలను అడ్డుకుంటాం ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్యరావు, మరియు పట్నం మాణిక్యం ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్.
అందోల్ మాజీ శాసనసభ్యులు క్రాంతి కిరణ్.
కాసాల బుచ్చిరెడ్డి సిడిసి మాజీ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు.
ఎంఏ అకీమ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు.
జిల్లా నాయకులు డాక్టర్ శ్రీహరి.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డీ ప్రేమ్.





తెలంగాణలో పేదెంటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, హార్థిక భరోసా కు ప్రత్యేకగా నిలిచినా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసి రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు. పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లాకార్డులు ప్రదర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ, ముబారక్ పథకాలను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, పట్నం మాణిక్యం ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్, పాల్గొని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కెసిఆర్ ఒక మేనమామల పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచారు. దాదాపు 3 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు సుమారు, 13 వేల కోట్ల మీద ఆర్థిక సహాయం అందించారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా పేదింటి ఆడపిల్లల పిల్లలకు ప్రభుత్వం అండగా నిలిచింది అని తెలియజేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ల వల్ల ఏదేంటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలిచింది అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వల్ల పేద కుటుంబాల్లో పెళ్లి భారం తగ్గిందని అనేకమంది ఆడపిల్లలకు తమ విద్యను కొనసాగించేందుకు కూడా అవకాశం ఏర్పడిందని తెలిపారూ. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలిచిందన్నారు. ఈ పథకానికి జాతీయస్థాయిలో కూడా ప్రశంసలు లభించాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మితో పాటు ఆడపిల్లలకు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇవ్వలేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకపోగా, ఇప్పటికే అమల్లో ఉన్న పథకాల భవిష్యత్తునే ప్రశ్నార్థకం చేసింది అని చింతా ప్రభాకర్ మండిపడ్డారు. కళ్యాణ లక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణం. పలుమార్లు గడువు లభించినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదు? పేరేంటి ఆడపిల్ల ప్రయోజనాలకు సంబంధించి ఇంత కీలకమైన పథకం విషయంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేదు? అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు లేదా ప్రభుత్వానికి సంబంధించిన కీలక కేసుల్లో ప్రైవేట్ న్యాయవాదుల సేవలు తీసుకునే ప్రభుత్వం, పేద ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి విషయంలో మాత్రం ఎందుకు సరిగ్గా స్పందించలేదు అని ప్రశ్నించారు. ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేసి ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ పథకాన్ని నిలిపి వేసిందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి. లేదంటే ఆడబిడ్డల హక్కులను కాపాడాలి. పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఉండకూడదు, ప్రజలకు మేలు జరగకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపి వేసేందుకు కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం కావాలనే కేసు విషయంలో సరైన విధంగా స్పందించకుండా ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తుందని పట్నం మాణిక్యం విమర్శించారు. తెలంగాణ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ నిధులు ఇచ్చేంతవరకు టిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని తెలియజేశారు.ఈరోజు సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తదనంతరం కలెక్టరేట్ కార్యాలయం గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లాకు సంబంధించిన జిల్లా స్థాయి నాయకులు రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గేను అవమానించిన బిజెపి నేతలు వైఖరికి నిరసనగా సంగారెడ్డిలో కాంగ్రెస్ నేతలు నిరసన ర్యాలీ నిర్వహించారు.





కాంగ్రెస్ ఎస్సీ సెల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగిరెరీ శ్రీహరి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోడ్, తూర్పు జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, నేరెళ్ల శారద, రియాజ్, దుద్దిల్ల శ్రీనివాస్.

తెలుగు జ్యోతి దినపత్రిక 17 ఆగస్టు
సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా ఉత్తరాఖండ్ లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ప్రసంగించిన వేదికను మరుసటి రోజు శుద్ధికరణ పేరుతో గంగాజలాలతో శుభ్రం చేయడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కులమత విద్వేషాలతో దేశాన్ని విభజించే ప్రయత్నాలను తిప్పికొడతామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.
సంగారెడ్డిలో ఎస్ఎస్ఐ జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యంలో బిజెపి నాయకుల చర్యలకు నిరసనగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఏఐ సిసి అబ్జర్వర్ దీపక్ రాథోడ్ తో సహా డి సి సి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నేరెళ్ల శారదా, గ్రంథాలయ చైర్మన్ రియాజ్, దుద్దిల శ్రీనివాస్ పాల్గొన్నారు. సంగారెడ్డి ఐబి నుండి మొదలుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్యాంప్ ఆఫీస్ పక్కన ఉన్న పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌహర్తం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోడ్ మాట్లాడుతూ చంద్ర మండలంకు ప్రయాణిస్తున్న ఏ కాలంలో కూడా బిజెపి నేతలు దళితుల పట్ల వివక్షను చూపిస్తున్నారాణి గజమెత్తారు. మల్లికార్జున కార్గే దళితుడు కావడం వల్లే శుద్ధికరణ చేశారని, కులం మతం పేరుతో బిజెపి నాయకులు దేశాన్ని విభజిస్తున్నారని గజమెత్తారు. మల్లికార్జున కార్గే దళితుడు కావడం వల్లే శుద్ధికరణ చేశారని, కులం మతం పేరుతో బిజెపి నాయకులు దేశాన్ని విభజిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థులు, యువత సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకునేందుకు, పరిష్కారాల కోసం కృషి చేస్తున్నారన్నారు. సామరస్యం కొనసాగాలని సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, కొనసాగాలని ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారు.

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది.**

కాంగ్రెస్ సంఘటన సృజన్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఏఐసిసి పరిశీలకుడు దీపక్ రాథోడ్ తెలిపారు. మరో ఐదు నుంచి ఏడు రోజుల పాటు జిల్లాలో పర్యటించి నాయకులు కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు .

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై రాజకీయ దుమారం

కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించాలి.. పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలవాలి

తెలుగుజ్యోతి, న్యూస్ వికారాబాద్, ఆగష్టు 17:

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో ఎంతో ప్రాధాన్యత పొందాయి. 2014లో ప్రారంభమైన ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందించబడింది. ప్రస్తుతం ఈ పథకాల భవిష్యత్తుపై నెలకొన్న పరిణామాలు పేద కుటుంబాల్లో ఆందోళనకు కారణమవుతున్నాయి. తెలంగాణ హైకోర్టు ఇటీవల పథకాలకు సంబంధించిన ఎనిమిది ప్రభుత్వ ఉత్తర్వుల అమలుపై మధ్యంతర స్టే విధించింది. ఈ నేపథ్యంలో పథకాలను కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్గాల ఆరోపణ ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను నిలిపివేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శలు వస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఈ ఆరోపణలను ఎలా సమాధానం ఇస్తుందనేది కూడా ప్రజలకు స్పష్టంగా తెలియాల్సి ఉంది. కోర్టు వ్యవహారం తుది నిర్ణయానికి రాలేదనే విషయాన్ని కూడా ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉంది. "పథకం ఎవరు ప్రారంభించారు అనేది కాకుండా.. పేదింటి ఆడబిడ్డకు ఆర్థిక సహాయం అందుతుందా లేదా?" అనేదే అసలు ప్రశ్నగా మారింది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించి, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమ కుటుంబాలకు ఉపయోగప డ్డాయని భావించే ప్రజల్లో ఆయనపై ఉన్న అభిమానం ఇప్పటికీ కనిపిస్తోందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. పథకాల పేర్లు మారినా, ప్రభుత్వాలు మారినా.. పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమం



## 2014 నుంచి నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు

పరీక్షల అవకతవలపై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో ఝార్ఖండ్ ప్రభుత్వం సోమవారం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో టీడీపీఎల్ సంస్థ 2014 నుంచి నిర్వహించిన పరీక్షలు అన్నింటినీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాదు, విద్యార్థుల ప్రయోజనాల కోసం కఠినమైన చట్టం తీసుకొస్తామని సీఎం హేమంత్ సోరెన్ వెల్లడించారు. టీఎస్ఆర్ డేటా ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (టీడీపీఎల్) సంస్థ 2014 నుంచి నిర్వహించిన అన్ని పరీక్షలు, ప్రకటించిన ఫలితాలు, ఎంపిక చేసిన అభ్యర్థుల లిస్టు సహా ఆ సంస్థకు సంబంధించిన ప్రతిదానినీ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్? ప్రకటించారు. "2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని చిన్న, పెద్ద పొరపాట్లు అన్నింటిపై సమగ్రంగా విచారణ చేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టానికి చేసిన సవరణలపై చర్చించడానికి త్వరలో సమావేశమవుతాం. అవసరమైతే ఈ అంశంపై చర్చించడానికి ప్రత్యేక ఆసెంబ్లీ సమావేశాలను కూడా నిర్వహిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. సిట్?, సీఐడీ చేసిన దర్యాప్తులో అనేక దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. ప్రస్తుతం ఇంకా విచారణ కొనసాగుతున్నందన, ప్రతి విషయాన్ని బహిరంగా వెల్లడించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

## అణు ప్రమాదంలో న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం కోర్టులను నిరోధిస్తుందా?



అణు ప్రమాదం సంభవించినప్పుడు బాధితులకు సరైన, న్యాయమైన నష్టపరిహారాన్ని అందించకుండా దేశంలోని కోర్టులను శాంతి చట్టం నిరోధిస్తుందా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని కోరింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈమేరకు పరిమిత నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ చట్టం కింద ఏర్పాటు చేసే నియంత్రణ మండలిలో సభ్యులను నియమించే ప్రక్రియలో ఎలాంటి ప్రయోజనాల సంఘర్షణ లేదనే విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆదేశించింది. మాజీ అధికారి ఈఏఎస్ శర్మ నేతృత్వంలోని ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలతో కూడిన పిటిషనర్ల బృందం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. శాంతి చట్టం– 2025 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19, 21 కింద ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ బృందం తరఫున హాజరైన న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహా రాఠీ వాదనలు వినిపిస్తూ, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్లాంట్ నిర్వాహకుల ఆర్థిక బాధ్యతపై ఈ చట్టం గరిష్ట పరిమితిని విధిస్తోందని వాదించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ, ఈ చట్టంపై ప్రజల్లో చాలా ఆందోళనలు, అపోహలు ఉన్నాయని అన్నారు. నిర్వాహకుల బాధ్యతపై పార్లమెంటు పరిమితి విధించినప్పటికీ, న్యాయమైన, సరైన నష్టపరిహారం ఇవ్వకుండా అది కోర్టును నిరోధించదని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్వాహకులను ప్రోత్సహించడానికి, దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించడానికి మాత్రమే పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించిందని ఆయన గుర్తుచేశారు. అణుశక్తి కమిషన్ ఏర్పాటు చేసిన సెర్చ్?, ఎంపిక కమిటీ సిఫార్సుల మేరకు, శాంతి చట్టంలోని సెక్షన్ 17 (4) కింద అణుశక్తి నియంత్రణ సంస్థ (ఏఈఆర్‌బీ) సభ్యుల నియామకంపై తన వైఖరిని స్పష్టం చేయాలని ధర్మాసనం కేంద్రాన్ని కోరింది.

అయితే, ఈ నిబంధనల వల్ల నిర్వాహకులు భద్రతా ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం వహించే అవకాశం ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ న్యాయస్థానానికి వివరించారు. దేశంలోని అణు విద్యుత్ కేంద్రాలను నడపడానికి అణుశక్తి కమిషన్ బాధ్యత వహిస్తుందని, అది నియంత్రణ సంస్థకు సభ్యులను సిఫార్సు చేయలేదని, అలా చేయడం ప్రయోజనాల సంఘర్షణ అవుతుందని భూషణ్ అన్నారు.

2010 నాటి అణు విద్యుత్ బాధ్యత పౌర బాధ్యత చట్టం స్థానంలో వచ్చిన సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (వానాచీ×) చట్టం, ప్రైవేట్ కంపెనీలను పౌర అణు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అనుమతిస్తుంది. కానీ అణు విద్యుత్ ప్లాంట్‌లో ఏదైనా దురదృష్టకర ప్రమాదం జరిగినప్పుడు రూ. 3,000 కోట్లకు మించిన బాధ్యత నుంచి వాటికి మినహాయింపు ఇస్తుంది. ఈ చట్టంలోని వివిధ నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లో లేవనెత్తిన అంశాలు "ఆర్థిక విధానానికి" సంబంధించినవని అత్యున్నత న్యాయస్థానం మే 19న పేర్కొంది.

ఇదిలా ఉండగా, అణు నష్టం కోసం బీమా పాలసీ, ఆర్థిక భద్రత లేదా రెండింటిని నిర్వహించాలని అణు మంత్రిత్వ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ (శాంతి) చట్టం 2025 డ్రాఫ్ట్ నియమాలను న్యూక్లియర్ ప్లాంట్ ఆపరేటర్లు పాటించాలని సూచించింది. సంబంధిత స్టోరేజీ పూల్ నుంచి ఇంధనాన్ని తొలగించే వరకు ఆర్థిక భద్రత అమలులో ఉండాలని కూడా ముసాయిదా నిబంధనలు పేర్కొంటున్నాయి. ముసాయిదా నిబంధనల ప్రకారం, కేంద్రం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి, అణు నష్టం కోసం ఆపరేటర్ పౌర బాధ్యత, గరిష్ట పరిమితులను సమీక్షించడానికి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి.

## పప్పుధాన్యాల రైతులకు గుడ్‌న్యూస్
## దిగుబడి 15 శాతానికి పెంచేలా
## శాస్త్రవేత్తల కొత్త టెక్నిక్

పప్పుధాన్యాల సాగు చేసే రైతులకు శాస్త్రవేత్తలు శుభవార్తను అందించారు. తక్కువ ఖర్చుతో పంట దిగుబడిని పెంచే కొత్త టెక్నాలజీని ఉత్తర్‌ప్రదేశ్ కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్?స్టిట్యూట్? ఆఫ్? పల్సెస్ రీసెర్చ్ (ఐఐపీఆర్) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రైజోబియం, ఫాస్ఫరస్?ను కరిగించే బ్యాక్టీరియా మిశ్రమాన్ని రూపొందించారు. దీనిని పొలాల్లో నేరుగా విత్తనాలను శుద్ధి చేయడానికి ఉపయోగించవచ్చు. దీని వల్ల పప్పుధాన్యాల దిగుబడిని 10 నుంచి 15 శాతం వరకు పెంచవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎరువుల కొరత, పెరుగుతున్న సాగు ఖర్చులతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ పరిశోధన ప్రాధాన్యతను సంతరించుకుంది. వాతవరణంలో దాదాపు 79 శాతం నత్రజని ఉంటుంది. కానీ మొక్కలు దాన్ని నేరుగా వినియోగించుకోవలేవు. ఈ సమయంలో రైజోబియం వంటి ప్రయోజనకరమైన బ్యాక్టీరియా నత్రజనిని గ్రహించుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి మొక్కల వేర్లపై కణుపులు ఏర్పరిచి వాతావరణంలోని నత్రజనిని గ్రహించేలా చేస్తాయి. ఫలితంగా మొక్కల ఎదుగుదల మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఫాస్ఫరస్ సోల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్?బీ) నేలలో ఉంటే భాస్వరాన్ని మొక్కలు సులభంగా గ్రహించే రూపంలోకి మార్చడంలో సహాయపడుతుంది. ఈ రెండు రకాల ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను కలిపి వినియోగించడం వల్ల మొక్కల పెరుగుదల మరింత మెరుగుపడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

'దిగుబడి 10–15 శాతం పెరగొచ్చు'

రైబోబియం, ఫాస్ఫరస్ కరిగించే బ్యాక్టీరియా కలిసి పనిచేయడం వల్ల మొక్కల ఎదుగుదల గణనీయంగా మెరుగవుతుందని చంద్రశేఖర్ ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ అఖిలేశ్ మిశ్రా తెలిపారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223